వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 09 జూలై 2024

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై

# రవాణాశాఖ మంత్రి కొరడా

- ఆక్రమణ భూములను వెంటనే స్వాధీన పరుచుకోవాలి

- కలెక్టర్‌కు ఆదేశం



**చిన్నమండెం, జూలై 8, ప్రభాతవార్త :**

గత వైకాపా ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలుగా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, డికేటి భూముల్లో ప్లాట్లు వేసిన భూములను, అదే విధంగా అసైన్డ్‌మెంట్ భూముల ఎంపికలో భారీ అవినీతి జరిగి గుట్టలు, ప్రభుత్వ, ప్రజా అవసరాలకు పనికి వచ్చే కోట్లాది రూపాయల విలువ చేసే భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం చిన్నమండెం మండల తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి తహశీల్దార్ లేకపోవడంతో ఉన్న సిబ్బంది వద్ద సరైన సమాచారం లేకపోవడంతో కలెక్టర్‌కు ఫోన్ చేసి అక్కడ నుండి ఆక్రమణ భూముల గురించి తెలిపారు. అలాగే చిన్నమండెం మండల కేంద్రంలోని 285/3 సర్వే నెం.లోని భవనాలకు విద్యుత్ కనెక్షన్ ఏ విధంగా ఇచ్చారని డిఇని ప్రశ్నించారు. వెంటనే కనెక్షన్ తొలగించమని తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాయచోటి మండలం సరిహద్దు నుండి చిన్నమండెం మండల సరిహద్దు వరకు చాలా భూములు ఆక్రమణకు గురైనట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. వాటిలోఓ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న కోట్ల రూపాయల విలువ చేసే నీరుకట్టు భూములు, చెరువుల ఆక్రమణ, భూములు కూడా ఉన్నాయన్నారు. ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుందని తెలిపారు. అలాగే ప్రజల భూములను అన్యాయంగా ఆక్రమించుకొన్నారని, వాటిని తన దృష్టికి తెస్తే వారికి న్యాయం చేస్తానన్నారు. ఎలాంటి అన్యాయాన్ని సహించనని తెలిపారు. అలాగే వివిధ పనులపై రెవెన్యూ కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరికి పలుమార్లు ఆఫీసు చుట్టూ తిప్పుకోకుండా త్వరితగతిన పనులు చక్కబెట్టాలని సిబ్బందికి సూచించారు.

## ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి




**కడప క్రైం, జులై 8, ప్రభాతవార్త:**

బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్‌క్రైం బారిన పడ్డ బాధితులకు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీసు అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలకు సైబర్ క్రైంకు సంబంధించి ఎలాంటి సమస్యలున్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సైబర్‌క్రైం.గో.ఇన్ ద్వారా నేషనల్ సైబర్ క్రైం రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్‌సీఆర్‌పీ)లో మరియు టోల్‌ఫ్రీ నంబరు 1903కి ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు జిల్లా ఎస్పీ సూచించారు.

## వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులర్పించిన జగన్, షర్మిళ



**వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త :**

ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఘాట్ వద్ద సోమవారం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిళరెడ్డిలు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలను ఇడుపులపాయలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిళరెడ్డిలు వేర్వేరుగా వైఎస్ఆర్ ఘాట్ వద్దకు వచ్చి తండ్రికి నివాళులర్పించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, తన సతీమణి వైఎస్ భారతితో పాటు వైఎస్ఆర్‌సీపీ నాయకులతో వచ్చి నివాళులర్పించారు. షర్మిళారెడ్డి తన భర్త అనీల్, కుమారుడు రాజారెడ్డి, కోడలు ప్రియ, కూతురు అంజలి, తల్లి విజయమ్మలతో కలిసి ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించారు. అనంతరం షర్మిళరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ఒక డైనమిక్ లీడర్ అన్నారు. వైఎస్ఆర్ అందరికీ ఆదర్శ నాయకుడు అన్నారు. గొప్ప పరిపాలనను అందించిన వ్యక్తి కాబట్టి ఆయన మరణించిన రోజున 700మంది కార్యకర్తలు మరణించారని తెలిపారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తిరుపతి ఎంపీ గురుప్రసాద్, ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, రవీంద్రనాథరెడ్డి, మల్లికార్జునరెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, పీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, ధ్రువకుమార్‌రెడ్డి, సలావుద్దీన్, ఇర్ఫాన్, విజయజ్యోతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశుగ్రాస వారోత్సవాలు

**చిన్నమండెం, జూలై 8, ప్రభాతవార్త :**

పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా చిన్నమండెం మండలం పడమటికోన నడిగడ్డపల్లె నందు సోమవారం రైతులకు పశుగ్రాస సాగు, పశుగ్రాసం వివరాలను వాటి ప్రాముఖ్యతను గురించి రాయచోటి డివిజన్ ఉప సంచాలకులు పశు సంవర్ధకశాఖ డాక్టర్ డి. మాలకొండయ్య, టెక్నికల్ డాక్టర్ ఎన్. రవికుమార్, స్థానిక పశువైద్యాధికారి డి. గణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం. రామమోహన్‌రెడ్డి పెంచుతున్న హైబ్రిడ్ సూపర్ నేపిమరి పశుగ్రాస క్షేత్రమును పరిశీలించారు. అనంతరం గ్రామంలో రైతులతో సమావేశమై అధిక దిగుబడి రకమైన మొక్కజొన్న, జొన్న రకం విత్తనాలు ప్రభుత్వం తరపున 75 శాతం రాయితీతో సరఫరా చేయుటకు సిద్దంగా వున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. డాక్టర్ ఎన్. రవికుమార్ మాట్లాడుతూ గడ్డిలోని వివిధ రకాల పోషకాలను గురించి తెలియజేసి దిగుబడిని బట్టి గడ్డిని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ గ్రామానికి కేటాయించిన పశువైద్య సహాయకురాలిగా వి. హేమలత పరిచయం చేసి పశువుల యజమానులు సకాలంలో వైద్య నివారణ టీకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలో శిక్షణ పొందుతున్న పశువైద్య సహాయకులు గ్రామంలోని అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.






ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణాయువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

# రూ.2వేల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు వైసీపీ నాయకులు ఆక్రమించుకున్నారు

- ప్రభుత్వ భూముల్లో బోర్డులు ఏర్పాటు చేయండి - ఆక్రమించిన ప్రతి సెంటును స్వాధీనం చేసుకోవాలి - అధికారులను ఆదేశించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**సంబేపల్లె, జులై 8, ప్రభాతవార్త:**

రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లె, చిన్నమండెం, రామాపురం, లక్కిరెడ్డిపల్లె, గాలివీడు మండలాల్లో వైసీపీ నాయకులు రూ.2వేల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నారని వాటిని స్వాధీనం చేసుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోమవారం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ఆక్రమించిన భూములను పరిశీలించి బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మాజీ సీఎం జగన్ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం వారి నాయకులకు దోచి పెట్టడానికే తెచ్చినట్లు ఉందని ఆయన విమర్శించారు. అన్ని గ్రామాల్లో ఎన్ని ఎకరాలు ఆక్రమించారో గుర్తించి సర్వే నెంబర్ల ప్రకారం జాబితాను తయారు చేయించి వాటిని స్వాధీనం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, తహసీల్దారు శ్రీనివాసులు, మండల మాజీ జడ్పీటీసీ మల్లు నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌నాయుడు, టీడీపీ కోటేశ్వర్‌రెడ్డి, యువగలం మండిపల్లి సిద్దారెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎక్సైజ్‌శాఖ మంత్రిని కలిసిన బీటెక్ రవి

**పులివెందుల రూరల్, జూలై 8, ప్రభాతవార్త ః**

రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్రను సోమవారం పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) కలిశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలను ఆయనకు వివరించారు. బీటెక్ రవి తెలిపిన సమస్యలను విన్న మంత్రి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## పులివెందులలోని సమస్యలు పరిష్కరించండి

**పులివెందుల, జూలై 8, ప్రభాతవార్త ః**

పులివెందుల నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టరు లోతేటి శివశంకర్‌ను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి కోరారు. ఇటీవల నూ తనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టరును కడపలో సోమవారం ఎమ్మెల్సీ కలిశారు. పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



# నాణ్యమైన పరిష్కారం చూపాలి



**రాయచోటి, జులై 8, ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో ప్రజల సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం-పీజీఆర్‌ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలన్నారు. అందిన అర్జీలను ప్రాధాన్యతగా ఎప్పటికప్పుడు బాధ్యతాయుతంగా వంద శాతం పరిష్కరించాలన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్‌తో పాటు జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, డీఆర్వో సత్యనారాయణరావు, ఎస్డీసీ రామసుబ్బయ్యలు ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు బదలాయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్ సస్పెన్షన్

**కడప క్రైం, జులై 8, ప్రభాతవార్త:**

కడపలోని టుటౌన్ పీఎస్‌లో ఏఎస్సైగా పని చేస్తున్న పి.భాస్కర్ అతని సోదరుడు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పి.విజయకుమార్‌లను సస్పెన్షన్ చేస్తూ కర్నూలు డీఐజీ సీహెచ్ విజయారావు ఉత్తర్వులు జారీ చేశారు. వీరిరువురు కడప వన్‌టౌన్ పీఎస్ పరిధిలో జరిగిన దాడి సంఘటనలో నిందితులుగా ఉన్నారు. వీరితో పాటు ఉన్న నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సదరు కేసులో నిందితులుగా ఉన్న వీరు ఇరువురు పరారీ అయ్యారు. రెండు రోజుల క్రితం కోర్టులో లొంగిపోయారు. మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఇరువురిని రిమాండ్‌కు పంపారు. వీరి వ్యవహారంపై నిఘా విభాగం వారు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌కు నివేదికను ఇచ్చారు. ఎస్పీ వీరి ప్రవర్తనపై పోలీసు శాఖ పరంగా సస్పెన్షన్‌కు సిఫారసు చేస్తూ కర్నూలు-కడప రేంజి డీఐజీ సీహెచ్‌విజయరావుకు ప్రతిపాదనలు పంపించారు. ఈ మేరకు వీరిని పోలీసు వీరిని పోలలీసు ఉన్నతాధికారులు సస్పెన్షన్ చేశారు. వీరిలో విజయకుమార్ గత నెలలో తమకు నిర్దేశించిన విధుల్లో నిర్లక్ష్యం వ్యవహరించడంతో పాటు అధికారిపై దుర్భాషలాడడంతో చర్యలకు సిఫార్సు చేశారు.

## జాబ్ మేళాకు 88 మంది నిరుద్యోగుల ఎంపిక

**తంబళ్లపల్లె, జులై 8, ప్రభాతవార్త:**



సోమవారం పుంగనూరు ప్రభుత్వ ఐటీఐలో నిర్వహించిన జాబ్ మేళాకు 88 మంది నిరుద్యోగులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తంబళ్లపల్లె ఐటీఐ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ జాబ్ మేళాకు తంబళ్లపల్లె ప్రభుత్వ ఐటీఐ నుంచి 52 మంది, పుంగనూరు ప్రభుత్వ ఐటీఐ నుంచి 38 మంది, ప్రైవేటు ఐటీఐ నుంచి 18 మంది జాబ్ మేళాకు హాజరయ్యారని అందులో బంగారుపాలెం అమర్‌రాజా గ్రోత్ కారిడార్ కంపెనీకి 61 మంది బెంగళూరుకు చెందిన మీనాక్షి పవర్ సోలిటిన్స్ కంపెనీకి 12 మంది, బెంగళూరుకే చెందిన ఫైన్ కంపోనెంట్ కంపెనీకి 5 మంది, హైదరాబాదుకు చెందిన శ్రీచక్ర కన్వేర్స్ కంపెనీకి 10 మంది మొత్తం 88 మంది నిరుద్యోగులకు కల్పించినట్లు చెప్పారు. ఎంపికైన అభ్యర్థులు చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

## మరపురాని మహానేత డా.వైఎస్ఆర్

**చిట్వేలి, జులై 8, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఏపీ రాష్ట్ర మాజీ సీఎం డా.వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తన ప్రజా సంక్షేమ పాలనతో ప్రజల గుండెల్లో మరుపురాని మహానేతగా నిలిచారని వైసీపీ కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, స్థానిక గ్రామ ఉప సర్పంచ్ ఉమామహేశ్వరరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ 75వ జయంతి ఉత్సవాలను వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసీపీ శ్రేణులతో ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి గజమాలను వేసి, భారీ కేక్ కట్ చేశారు. రైతుల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, 108 వాహన సేవలు, అన్ని వర్గాల వారికి ప్రత్యేక సంక్షేమ సేవలతో ప్రజల మనసు గుర్తించిన నేత డా.వైఎస్ఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వినతులను తక్షణమే పరిష్కరిస్తాం..



**కడప కార్పొరేషన్, జులై 8, ప్రభాతవార్త:**

కడప నగరవాసులకు సంబంధించిన అర్జీలను తక్షణమే పరిష్కరిస్తామని కడప కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం కడప నగరపాలక సంస్థలో వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖాధిపతులు, నగరపాలక సిబ్బందితో కలిసి కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ నిర్వహించారు. ఇంజినీరింగ్ విభాగం అర్జీలు 11, టౌన్ ప్లానింగ్ 6, రెవెన్యూ 1, హెల్త్ 2, యూపీఏ విభాగం 3 అర్జీలు కలిపి మొత్తం 23 అర్జీలు పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె.రాకేష్ చంద్ర, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా.ఎం.చంద్రశేఖర్, మేనేజర్ వెంకటరామిరెడ్డి, సిటీ ప్లానింగ్ ఆఫీసర్ సూరజ్‌కుమార్, ఏసీపీ నాగేంద్ర, ఎస్ఈ రత్నాల రాజు, ఈఈలు నారాయణస్వామి, ధనలక్ష్మి, కరీముల్లా, డీఈఈలు రాజేష్, వేణుగోపాల్, లక్ష్మీనరసింహ, కిరణ్, అబిద్ హుసేన్, ఏఈలు మణిగోపాల్‌రెడ్డి, అంజలి కుమార్, ప్రతాప్‌రెడ్డి, నాగార్జున, శ్రీకాంత్, చంద్రశేఖర్, పవన్‌కుమార్, బవన్‌కుమార్, స్వరూప, దిల్షాద్, నిరూపమా, హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్‌కుమార్, సూపరింటెండెంట్‌లు గుర్రప్ప, రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్లు రవిబాబు, అబ్దుల్ గఫార్, అమానుల్లా పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

**బద్వేలు అర్బన్, జూలై 08 ప్రభాతవార్త :**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని సోమవారం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లె రోడ్డు, నెల్లూరు బైపాస్ రోడ్డు, సిద్దవటం రోడ్ ఎన్జీవో కాలనీవద్ద ఉండే వైఎస్సార్ కాంస్య విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైఎస్సార్‌సీపీ మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి సుందరరామిరెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి, వంకెల పోలిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, వైవీయూ పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావుతో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఒక్క వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. పేదలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా ఉచిత వైద్య సేవలందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన మహోన్నత వ్యక్తి అన్నారు. విద్యార్థులకు మెలతదరుగైన విద్యనందించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఎన్నో విధాలుగా ప్రజలకు చేయూతనందించిన నేత వైఎస్ఆర్ అని కొనియాడారు. మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు గానుగపెంట రమేష్ బాబు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు రాచపూడి సాయికృష్ణ, యర్రగొల్ల గోపాలస్వామి, నీటి సంఘం మాజీ అధ్యక్షులు సింగసాని శివయ్య, వైఎస్సార్ సీపీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు కామిరెడ్డి సుధాకర్ రెడ్డి , బిజ్జం రమణ, పంగా చెన్న క్రిష్ణారెడ్డి, అధికార ప్రతినిధివెంకటేశ్వర్లు, సంటెయ్య యాదవ్, నిమ్మకాయల శివారెడ్డి, తోట నాగేశ్వరరావు, గుర్రంపాటి కృష్ణారెడ్డి, ఎంఆర్ఫ్ టైర్‌రమణారెడ్డి లు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి ప్రజా నాయకుడిగా అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర ప్రజలందరికీ మంచి చేయాలని తపించిన మహనీయుడని కొనియాడారు. చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రవేశపెట్టి, చదువుకే కాకుండా పేదలకు మెరుగైన వైద్యం అందాలన్న తపనతో ఆరోగ్య, 108 వాహనాలు ఏర్పాటు చేశారన్నారు. రైతే దేశానికి వెన్నెముకగా భావించిన ఆయన రైతులకు ఉచిత కరెంట్, వ్యవసాయ రుణాల మాఫీలతో ఇప్పటికీ అన్నదాతల ఆదరాభిమానాలు పొందిన మహనీయుడని వారన్నారు. వారు ఎక్కడా ఉన్న వారి పవిత్రాత్మకు శాంతి కలగాలనిమాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. అనంతరం నిరాశ్రయంలోని వృద్దులకు పండ్లు, తినుబండారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సరిటాల మౌలాలి, షఫి, రమణా రెడ్డి, కాంట్రాక్టర సుబ్బారెడ్డి, నాగ ఓబుళరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, మడకల రఘురామిరెడ్డి, వనం పెంచలబాబు, మాలే రామచంద్రారెడ్డి, సిద్దిఖ్, కిరణ్, పాటు పలువురు వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వీరబల్లి, జులై08, ప్రభాతవవార్త :




దేశంలోని చట్టాలపై ప్రతి పౌరుడికి అవగాహన కలిగి ఉండాలని మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాధ రెడ్డి, లాయర్ సుంకు రవీంద్రలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చట్టాలపై అవగాహన కార్యక్రమము అనే కార్యక్రమము ఎన్ యస్యస్ మరియు అన్నమయ్య జిల్లా లీగల్ సర్వీసెస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదులుగా మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాధ రెడ్డి, ప్రముఖ లాయర్ సుంకు రవీంద్రలు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్క విద్యార్థి ప్రతి పౌరుడు కృషి చేయాలన్నారు. ఈ దేశంలోని చట్టాల పైన ప్రతి ఒక్క విద్యార్థి, ప్రతి పౌరుడికి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ సందర్బంలో నైనా ఏ పౌరుడికైనా ప్రాథమిక హక్కులకు ఆటంకం కలిగితే ఎలలా పరిష్కరించుకోవాలి, హై కోర్టులో, సుప్రిం కోర్టులో ఆర్టికల్ 32 ఆర్టికల్ 226 ప్రకారం రిట్ పిటిషన్ ఎలా వేయాలి ప్రాథమిక హక్కుల్ని ఎలా కాపాడుకోవాలి అని మహిళలపై జరుగుతున్న హత్యాచారం పైన, గృహహించ చట్టాలపై సమాజంలో నానాటికీ పెరిగిపోతున్న హింస పైన ప్రతి ఒక్క విద్యార్థి ప్రశ్నించి పోరాటం చేయవలసిన అవసరం ఉందని ప్రతి విద్యార్థి న్యాయ శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేసి మంచి న్యాయవాధిగా ఎదగాలని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపైన మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమమంలో కళాశాల ప్రిన్సిపాల్ అజంతుల్లా, ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విధ్యార్థులకు చర్మవ్యాధులపై ఉచిత వైద్యం

వీరబల్లి, జులై08, ప్రభాతవవార్త :



మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం చర్మవ్యాధుల వైద్యులు డాక్టర్ సిహెచ్ నమిత చర్మవ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మరియు అక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయ సిబ్బందికి చర్య పరీక్షలు నిర్వహించారు. అంతేగాక ఉచిత వైద్యం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎవరికైనా దీర్ఘకలిక సమస్యలు అయిన వెంట్రుకలు రాలడం, వంటి పై పుండ్లు ఉండడం, ఉన్నట్లైతే వెంటనే చూపించుకోవాలన్నారు. తాను రాయచోటి ప్రాంతంలోని హరినాధ రెడ్డి వీధిలో స్కిన్ కేర్ క్లీనిక్ లో ఉంటానని ఎప్పుడైనా అక్కడికి వచ్చి వైద్యం చేయించుకోవాచ్చన్నారు. ఈ కార్యక్రమమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డెన్న ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాలో ఉన్న భూమిని తిరిగి ఇప్పించండి


పులివెందుల, జూలై 8, ప్రభాతవార్త :



పులివెందుల మండలంలోని కనంపల్లె గ్రామంలో తమ భూమి ఆక్రమణకు గురైందని, తమ భూమిని తిరిగి ఇప్పించాలని బుక్కే కాలేనాయక్ కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. పులివెందులలోని తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం కాలేనాయక్ కోడలు రేష్మా మాట్లాడుతూ కనంపల్లెకు చెందిన ఎం.దశరథనాయక్ తమ మామ పేరు మీద ఉన్న 1.10 ఎకరాల భూమిని ఆక్రమించారని తెలిపారు. గత మూడేళ్లుగా తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరిగినా ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ భూమిని తమకు అప్పచెప్పాలని కోరారు.

## క్షత్రియసంఘం నూతన అధ్యక్షులుగా పురాణం చంద్రశేఖర్

మదనపల్లె, జులై 8 ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ చౌడేశ్వరిదేవి దేవస్థానంలో తొగటవీర క్షత్రియ సంఘం ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక నీరుగట్టువారిపల్లెలో వెలసిన శ్రీచౌడేశ్వరీ దేవి అమ్మవారి ఆలయంలో తొగటవీరక్షత్రియ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేసింది. ఈ కార్యవర్గంలో నూతన అధ్యక్షులుగా పురాణం చంద్రశేఖర్, కోశాధికారిగా రామిశెట్టి రత్నమయ్య, కార్యదర్శిగా బండి పవన్కుమార్లను ఎన్నుకొన్నట్లు తెలిపారు. తొగటవీరక్షత్రియ సంఘం యువజన సంఘం ఆ్యక్షులుగా యు.శ్రీనివాసులు, కార్యదర్శిగా ఆర్.జగదీష్, కోశాధికారిగా బి.నరసింహులు, కార్యదర్శిగా ఆర్.జగదీష్, కోశాధికారిగా బి.నరసింహులు, ఉపాధ్యక్షులుగా చౌడప్ప, జిసి.రెడ్డయ్య, బి.వెంకటేష్లు ఎన్నికయ్యారు. వీరు అందరూ బాధ్యతలు స్వీకరిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సంఘం మెంబర్లు పాల్గొన్నారు.

## ఇరువర్గాల ఘర్షణ

పెండ్లిమర్రి, జులై 8, ప్రభాతవార్త:

మండలంలోని శవాస్కాన్పల్లె గ్రామంలో వైకాపా, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. నాగార్జునరెడ్డి వర్గంపై ఏడు మంది, నరసింహారెడ్డి వర్గంపై 15 మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు గ్రామంలో కోలాటంలో సౌండ్ ఎక్కువగా పెట్టారని వర్గానికి చెందిన మరో వర్గానికి వారు దాడులు జరుపుకున్నారు. ఈ దాడుల్లో కొందరికి గాయాలు కావడంతో వారిని రిమ్స్ లో చికిత్స నిమిత్తం తరలించారు. ఈ మేరకు ఇరువర్గాల వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## తంబళ్లపల్లెలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి

తంబళ్లపల్లె, జులై 8, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రం వైఎస్ఆర్ సర్కిల్లో సోమవారం దివంగత మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్రెడ్డి జయంతి వేడుకలు ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం మండల పార్టీ అధ్యక్షుడు చౌడేశ్వర, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీఎంగా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం వైఎస్ఆర్ అమర్రహే, మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్రెడ్డి నాయకత్వాలు వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కోటిరెడ్డి, కరీం, కోఆప్షన్ మెంబర్ జమాల్బాషా, కిశోర్ కుమార్రెడ్డి, నరేందర్రెడ్డి, మెడికల్ నారాయణరెడ్డి, రామ్మూర్తి, కోటకొండ మల్లికార్జున, తాళ్ల చంద్రశేఖర్, సర్పంచులు సుధాకర్రెడ్డి, మౌలాలి, అహ్మద్ అలీ, చెన్నకేశవరెడ్డి, బురుజుపల్లి మల్లికార్జున, ఎంపీటీసీలు, వాటర్షెడ్ ఛైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక విదానాన్ని ప్రారంభించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

కమలాపురం, జులై 8, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని సోమవారం ఏపీ తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్ఛార్జి పుత్తా నరసింహారెడ్డి కమలాపురం మండలం చదిపిరాళ్ల పంచాయతీలోని ఇసుక లోడింగ్ పాయింట్ వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ పేదలకు ఇళ్లు కట్టుకునేందుకు ఇసుక భారం కాకూడదని సీఎం ఈ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. భవన నిర్మాణ కార్మికులకు, ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి దీంతో ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటనఉ రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.

## 8 మంది జూదరులు అరెస్టు కేసు నమోదు

వీరబల్లి,జులై08,ప్రభాతవవార్త :

మండల పరిధిలోని ఓదివీడు గ్రామ పంచాయతీ కావలిపల్లె సమీపంలో జూదం ఆడుతున్న 8 మందిని అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్ఐ గవ్వల చంద్రమోహన్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు తమ సిబ్బంతితో అక్కడికి వెళ్లి వారిని అదుపులోనికి తీసుకుని వారి వదనద నఉండి రూ.49500లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్కు పంపినట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలు





పులివెందుల, జూలై 8, ప్రభాతవార్త :

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి జయంతి వేడుకలను సోమవారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్రెడ్డి చేతుల మీదుగా వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్ఆర్ సర్కిల్లో నాయకులు, అభిమానుల సమక్షంలో భారీ కేకు కట్చేసి సేవా కార్యక్రమాలలో భాగంగా వైఎస్ఆర్ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ చిన్నప్ప, హాల్ గంగాధర్రెడ్డి, రసూల్, వైస్ఛైర్మన్ హాఫీజ్, జేసీఎస్ ఇన్ఛార్జి పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, వైఎస్ఆర్సీపీ నాయకులు కోడిరమణ, గూడూరు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**– లింగాల :** ఇప్పట్ల సమీపంలోని లీలావతి ఛారిటబుల్ ట్రస్టు వృద్ధాశ్రమంలో మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తొండూరు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు వైఎస్ మదన్మోహన్రెడ్డి హాజరై చిన్నప్పతో కలిసి వైఎస్ రాజశేఖర్రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండ్లు పంపిణీ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**– సింహాద్రిపురం :** సింహాద్రిపురం మండల కేంద్రంలోని బస్టాండు, గురిజాల రోడ్డు, కుమ్మరాంపల్లె కాలనీ, వైఎస్ఆర్ మెమోరియల్ పార్కుల్లోని వైఎస్ఆర్ విగ్రహాలకు సోమవారం మండలంలోని వైకాపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దివంగత వైఎస్ రాజశేఖర్రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని బస్టాండు ప్రాంతంలో నాయకులు, ప్రజల సమక్షంలో భారీ కేకును కత్తిరించి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ వెన్నపూస రామమోహన్రెడ్డి, వి.రాజగోపాల్రెడ్డి, శివచంద్రారెడ్డి, కిషోర్రెడ్డి, అరవిందనాథరెడ్డి, బాబురెడ్డి, హైటెక్ రవి, శేఖర్రెడ్డి, కృపాకర్రెడ్డి, మనోహర్రెడ్డి, భాస్కర్రెడ్డి, మధు, జయచంద్రారెడ్డి, ద్వారకనాథరెడ్డి, శివారెడ్డి, ప్రవీణ్కుమార్రెడ్డి, నారాయణరెడ్డి, జగదీశ్వర్రెడ్డి, మహేశ్వర్రెడ్డి, సుభాష్ చంద్రబోస్రెడ్డి, సోమల చెన్నకేశవరెడ్డి, బషీర్, జాఫర్, సింహాద్రిపురం మండల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**– తొండూరు :** తొండూరు మండలంలోని ఇనగలూరు బస్టాప్ సమీపంలో ఉన్న దివంగత వైఎస్ఆర్ విగ్రహానికి మండలంలోని వైఎస్ఆర్సీపీ నాయకులు సోమవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఎప్పుడూ చిరస్థాయిగా ఉండిపోయే వ్యక్తి వైఎస్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి, మండల పరిశీలకుడు బండి రామమునిరెడ్డి, ఇనగలూరు సర్పంచి గుజ్జుల గంగయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఇరుపార్టీల ఘర్షణతో ఉద్రిక్తత

తంబళ్లపల్లె, జులై 8, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రంలో సోమవారం తెదేపా ఫ్లెక్సీని తొలగించారని టీడీపీ, వైకాపా నాయకుల మధ్య ఘర్షణ చెలరేగి పరస్పర దాడులకు పాల్పడే స్థాయికి చేరి ఓ దశలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. సమస్యను పసిగట్టిన ఎస్ఐ శివకుమార్ తన సిబ్బందితో మోహరించి ఇరు వర్గాలను పంపేయడంతో వివాదం సద్దుమణిగింది. వైఎస్ఆర్ జయంతి కావడంతో భారీగా వైకాపా నాయకులు క్రాస్ రోడ్డులో వైకాపా జెండాలు ఏర్పాటులో భాగంగా వైకాపా జెండా స్తంభానికి పక్కనే గల టీడీపీ ఫ్లెక్సీకి చెందిన తాడు తెంచడంతో ఫ్లెక్సీ పడిపోయింది. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు ఎన్టీఆర్ ఘాట్ నుంచి భారీగా తరలివచ్చి వైఎస్ఆర్ సర్కిల్లో మా ఫ్లెక్సీని ఎందుకు తొలగించారని టీడీపీ నాయకులు, మా పతాక స్తంభానికి ఫ్లెక్సీ తాడు ఎందుకు కట్టారని వైకాపా నాయకులు ఇరువర్గాలు మాటా మాటా పెంచుకుంటూ బాహాబాహీకి దిగారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపు చేశారు. అనంతరం మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు పోలలీసు స్టేషన్కు వెళ్లి జరిగిన సంఘటనపై సుమారు 20 మంది వైకాపా నాయకులపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. టీడీపీ, వైకాపా నాయకుల ఘర్షణతో క్రాస్రోడ్డులో ట్రాఫిక్ నిలిచిపోయి కొంత సేపు తీవ్ర ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది.

## విధ్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే

మదనపల్లె, జులై 8 ప్రభాతవార్త :



విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే షాజహాన్బాషా తెలిపారు. సోమవారం పట్టణంలోని వివిద పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాసామాగ్రిని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభోదన మెరుగుగా ఉండాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు క్రమశిక్షణ, నైపుణ్యతతో కూడిన విద్యను భోదించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. ప్రతి పాఠశాలల్లోనూ ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన బోజనం వడ్డించాలన్నారు. అదే విధంగా ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అందజేసే విద్యాసామాగ్రిని పంపిణీ చేయాలన్నారు. పాఠశాలల్లో ఎమ్మెల్యేనకు ఘన స్వాగతం పలికారు. ఉదయం ఇంటి వద్ద ప్రజాసమస్యలపై ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటానని హామీ ఇచ్చారు. సాయంత్రం మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టౌన్బ్యాంకు మాజీ ఛైర్మెన్ విద్యాసాగర్, షంషీర్, నాగూర్వల్లి, కామకోటి ప్రసాద్రావు, ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

రామసముద్రం, జులై 8 ప్రభాతవార్త :



రామసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఎంపిపి కుసుమకుమారి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, సింగల్విండో అధ్యక్షులు కేవవరెడ్డి, భాస్కర్గౌడ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ముందుగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహావ్యక్తి దివంగత నేత వైఎస్.రాజశేఖర్రెడ్డి అనంతరం కేక్కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమని, పేదలకు ఇండ్లు, ఫీజు రియంబర్స్మెంటు, డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీరుణాలు, వృద్దులకు, వికలాంగులకు, వితంతులకు పెన్షన్లు పెంపు లాంటి పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, దొడిపల్లె ఆనంద, రెడ్డప్ప, తిమ్మయ్య, మంజు, కేశవ, హరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్.రాజశేఖర్రెడ్డి

మదనపల్లె, జులై 8 ప్రభాతవార్త :



ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహావ్యక్తి దివంగత నేత వైఎస్.రాజశేఖర్రెడ్డి అని వైకాపా ఇన్చార్జ్ నిస్సార్అహ్మద్, మున్సిపల్ ఛైర్మెన్ మనూజారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్కుమార్రెడ్డిలు తెలిపారు. సోమవారం వైఎస్ రాజశేఖర్రెడ్డి జయంతి సందర్బంగా తట్టివారిపల్లె వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైఎస్.రాజశేఖర్రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమని, పేదలకు ఇండ్లు, ఫీజు రియంబర్స్మెంటు, డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీరుణాలు, వృద్దులకు, వికలాంగులకు, వితంతులకు పెన్షన్లు పెంపు లాంటి పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఛైర్మెన్ జింకా చలపతి, షమీంఅస్లాం, సర్పంచ్ సిద్దల దీప, తట్టిశ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు ఆర్.వెంకటశివారెడ్డి, వెంకటరమణ, శివయ్య, ప్రసాద్, రామక్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు, పాల్చంద్రశేఖర్, సిద్దల వేమారెడ్డి, ఎస్ఎ.కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు



గాలివీడు, జులై 8(ప్రభాతవార్త):

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక బస్టాండు వద్దనున్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైస్ ఎంపీపీ యదుభూషణ్రెడ్డి, మండల వైకాపా మైనార్టీ నాయకుడు ఖాదర్మొహియుద్దీన్(ఎస్కె) తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వైకాపా మండల కన్వీనర్ యదుభూషణ్రెడ్డి మాట్లాడుతూ అపర భగీరథుడు వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని అన్నారు. పేద ప్రజల కోసం వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి నిరంతరం పరితపించే వారని గుర్తు చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయా గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామాలు సరే నియామకాలు ఎప్పుడు




వైవీయూ, జూలై 08, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్శిటిల వీసీ, రిజిస్ట్రార్ల రాజీనామాలు సరే మరి వాటి నియామకాలు ఎప్పుడు అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విశ్వవిద్యాలయాల కో కన్వీనర్ ఎం.ఆర్. నాయక్ ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ వైవీయూ కమిటీ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ ఇటీవలే వివిధ కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యూనివర్శిటి వీసీ, రిజిస్ట్రార్ల రాజీనామాలు చేసిన సంగతి తెలిసిందే మరి వారి నియామకాలు ఎప్పుడు చేస్తారని, ఉన్నత విద్య ఛైర్మెన్ని ఎప్పుడు నియమిస్తారని గుర్తుచేశారు. పీజీ అడ్మిషన్ ప్రక్రియ ఎప్పుడు మొదలవుతుందో, యూనివర్శిటి విద్యా ఎప్పుడు గాడిలో పడుతుందో తెలియని పరిస్థితిలో యూనివర్శిటిలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ వైవీయూ నాయకులు రాకేష్, విజయ్, శివ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి ఆర్డిఓగా జె. వెంకటపతి

కడప, జూలై 08, ప్రభాతవార్త:



కడప ఇన్చార్జి ఆర్డిఒగా జె. వెంకటపతి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఉత్తర్వుల మేరకు నేషనల్ హైవే నందు స్పెషల్ డిప్యూటి కలెక్టర్గా పనిచేస్తున్న జె. వెంకటపతిని కడప ఇన్చార్జి ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించారు.

## ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలి




కడప, జూలై 08, ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి వాటి సంరక్షణ బాధ్యత చూడాలని పక్కీరుపల్లె నారాయణ పాఠశాల ఎజిఎం చెన్నకేశవరాజు అన్నారు. సోమవారం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైన ఉందని గుర్తు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన భూమిని కాపాడవచ్చునన్నారు. అదే విధంగా మొక్కలు నాటడం వలన వర్షాలు ఎక్కువగా కురుస్తాయన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టిన రోజు నాడు ఒక మొక్కను విధిగా నాటి పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఓ విజయ్కుమార్, అకడమిక్ డీన్ యదుకృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ మల్లీశ్వరి, మనీషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని తహసీల్దారుకు వినతిపత్రం



ప్రొద్దుటూరు క్రైం, జులై 8, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు బీసీ బాలికల వసతి గృహాన్ని పున: ప్రారంభించాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజు ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం తహసీల్దారుకు విద్యార్థినిలతో కలిసి అందించారు. పట్టణంలోని బొల్లవరంలో ప్రైవేటు భవనంలో నిర్వహిస్తున్న వసతి గృహం ఉన్నట్లుండి కుప్పకూలిపోవడం ద్వారా అప్పటి నుంచి విద్యార్థినిలు అనుబంధ కళాశాల బాలికల వసతి గృహంలో ఉంటూ చదువుకునే వారన్నారు. మొత్తం 80 మంది విద్యార్థులు అనుకూలంగా ఉండడానికి అందుబాటులో ఉన్న అనిబిసెంట్ మున్సిపల్ మైదానం నైట్ షెల్టరులో అన్ని వసతులు ఏర్పాటు చేయించి ప్రారంభించాలన్నారు. స్పందించిన తహసీల్దారు సంబంధిత అధికారులతో చర్చించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూనే మళ్లీ పున: ప్రారంభించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి వేదిక కన్వీనర్ గంజికుంట నాగరాజుతో పాటు విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ 75వ జయంతి

కమలాపురం, జులై 8, ప్రభాతవార్త:



దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక పట్టణంలోని బాలుర చాత్రాలయంలో కేక్ కట్ చేసి అనంతరం అల్పాహారాన్ని వైసీపీ పీవీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అప్పారావుపల్లె వైసీపీ నాయకుడు శ్రీనివాసులురెడ్డికి రూ.50వేలు చెక్కును మాజీ ఎమ్మెల్యే రవి రెడ్డి అందించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొహరం వేడుకలకు అంకురార్పణ

రామసముద్రం, జులై 8 ప్రభాతవార్త :



మండలంలో మొహరం వేడుకలకు సోమవారం అంకురార్పణ జరిగింది. పురాతన కాలంనుండి ప్రతి ఏడాది తిరుమలరెడ్డిపల్లె, దిగువపేట, ఎగువపేట ఆర్.నడింపల్లె, గొల్లపల్లెలో మొహరం వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ అంకురార్పణ నుంచి మూడు, ఏడు, తొమ్మిది రోజులు వరకు పీర్లను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నిలుపుదల చేసిన తరువాత 9వ రోజు పీర్లను ఊరేగింపు చేశారు. ఈ వేడుకలను చూసేందుకు మండలంలోని ప్రజలు తరలివచ్చి మొక్కులు తీర్చుకొంటారు.

## రవాణాశాఖ మంత్రిని కలిసిన ట్రిపుల్ఐటీ ఉద్యోగులు

వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త ః



రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డిని సోమవారం ఇడుపులపాయ కాంట్రాక్టు ఫ్యాకల్టీ టీచింగ్ అసోసియేషన్ సభ్యులు కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. జీవో నెం.110 ప్రకారం డిజిగ్నేషన్ కాంట్రాక్టు టీచింగ్ ఫ్యాకల్టీగా కన్వర్ట్ చేసి వారికి విద్యార్హత ప్రకారం డిజిగ్నేషన్ మార్చాలని, వారి సర్వీసులు 2018 నుండి 2024 వరకు కౌంట్ చేస్తూ యాన్యువల్ ఇంక్రిమెంట్‌తో పాటు 110 ఇంప్రూమెంట్ చేయాలని కోరారు. 2014లో ఎంప్లాయీస్‌కు ఉన్న శాలరీని ఇంప్రూమెంట్ చేయాలని కోరారు. మెటర్నిటీ లీవులు కూడా వర్తింపచేయాలని కోరారు. అసోసియేషన్ గెస్ట్ ప్రెసిడెంట్ నజీన్ హుసేన్, సభ్యులు మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

## జనహృదయాలు గెలిచిన నేత వైఎస్ఆర్

రామాపురం, జులై 8, ప్రభాతవార్త:



జనహృదయాలలో చెరగని ముద్ర వేసుకొని గెలిచిన నేత దివంగత మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి అన్నారు. రామాపురం మండల కేంద్రంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద 75వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి గజమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంతో మంది సీఎంగా పని చేశారని ప్రజలలో ఎవరికి లేనంత కీర్తిని సంపాదించారని ఆయన పాలనను కొనియాడారు. ఆరోగ్య, 108, 104 నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్తు, పావలా వడ్డీ రుణాలు ఇలా ఆయన సంక్షేమ పథకాలు ప్రజలలో నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దర్బార్‌కు ఆర్థిక సాయం

రామాపురం, జులై 8, ప్రభాతవార్త:



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిట్లూరు హరిజనవాడకు చెందిన టీడీపీ నాయకుడు పోశాల దర్బార్ బెంగళూరులో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నప్పుడు చికిత్స కోసం రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోమవారం మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ.50వేలు ఆయన కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట దేవదర్శన్‌రెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, వెంకటరామిరెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు, వెంకటరమణ, చిన్నప్ప, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులను కించపరచడం తగదు

వేంపల్లె, జూలై 8, ప్రభాతవార్త ః

సర్వేజనా సుఖినోభవంతు అనడమే తప్ప ఎవరినీ కించపరచడం, దుర్భాషలాడడం తెలియని బ్రాహ్మణులను కించపరిచిన దాస్‌పైలా అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత బ్రాహ్మణ మహాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్రకంటి ప్రసాదశర్మ కోరారు. వేంపల్లెలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బ్రాహ్మణుల ఆత్మాభిమానం దెబ్బతినే విధంగా చాలా అవమానకరంగా మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేయడం తగదన్నారు. అతనిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రసాదశర్మ కోరారు.

## ఘనంగా రాష్ట్రస్థాయి రంగస్థలం పద్య పోటీలు

ప్రొద్దుటూరు, జూలై 08, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరుకు చెందిన శ్రీ వెంకటసాయి వెలుగు కళాకారుల సొసైటీ ఆధ్వర్యంలో కళాపోషకులు బండారు రఘురామయ్య, బండారు సూర్యనారాయణ సహకారంతో స్థానిక శివాలయంలో సోమవారం రాష్ట్రస్థాయి రంగస్థలం పద్య పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 57మంది మధ్య కళాకారులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నిర్వాహకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 54మంది పద్య కళాకారులు పోటీలలో పాల్గొన్నారన్నారు. ఈ పోటీలలో కడపకు చెందిన కె.వి రావు ప్రథమ బహుమతి పొందగా, ద్వితీయ బహుమతి మైదుకూరుకు చెందిన గజ్జ ఓబులేసు, తృతీయ బహుమతి ప్రొద్దుటూరుకు చెందిన పిసి గంగయ్య అందుకున్నారన్నారు. ఆనాటి కలలు, సంస్కృతి నేటి తరానికి తెలియజేయాలన్న సంకల్పంతో కళాపోషకులు బండారు రఘురామయ్య బండారు సూర్యనారాయణలో ఈ పోటీలకు సహకరించారని ఈ సంధర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రథమ విజేతలకు 3000, ద్వితీయ విజేతకు 2000, తృతీయ విజేతకు 1000 అలాగే 17మంది మధ్య కళాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మెన్ కొత్తమిద్దె రఘురాంరెడ్డి, ఆలయ ఈఓ శంకర్‌బాలాజి, నారాయణ, హార్మోనిస్టు కృష్ణమూర్తి, లక్ష్మయ్య, శివోహం కమిటి మురికూటి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## ఆదర్శ యువత ఆదర్శ సమాజమే ఐవైఎం లక్ష్యం

ప్రొద్దుటూరు, జూలై 08, ప్రభాతవార్త:

ఐడియల్ యూత్ మూమెంట్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి 14వరకు ఆదర్శ యువత ఆదర్శ సమాజం అనే నినాదంతో నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ స్థానిక జమాఅత్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ప్రొద్దుటూరు ఐవైఎం బాధ్యులు అబ్దుల్ ముహీత్ మాట్లాడుతూ మన నగరంలో 5వేలకు పైగా ముస్లిం యువత ఉన్నారని ఆ యువత సమాజ సంస్కరణలో ముందు ఉండాల్సిన యువత నేడు వ్యసనాలకి బానిసలుగా మారి చెడు మార్గాల ద్వారా నేరాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐవైయం సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి అలాగే యువకులలో మంచి అలవార్టు పెంచి సమాజ సమగ్రతను కాపాడే పౌరులుగా తయారు చేయడం సంస్థ లక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ యువత ఆదర్శ సమాజం నినాదంతో పది రోజులు కార్యక్రమాలలో యువకుల్లో నైతిక విలువలు పెంపొందించే దిశగా అధ్యాత్మికత, సామాజిక సేవా కార్యక్రమాలు యూత్ మీట్స్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాఅత్ ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, జనరల్ సెక్రటరీ కరీముద్దీన్, స్టేట్ సెక్రటరీ గౌస్‌పీర్ నిజామి, కడప జిల్లా బాధ్యులు హుస్సేన్ అహ్మద్, ప్రొద్దుటూరు బాధ్యులు షఫీ ఉల్లాహ్ మరియు ఐవైఎం సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు పంపిణీ

పీలేరు, జూలై 08 ప్రభాతవార్తః



రాష్ట్ర సమగ్ర శిక్ష ఎస్‌పీడీ ఉత్తర్వులు మేరకు అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ నిమిత్తం జిల్లా సహిత విద్యా పిల్లల నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈశిబిరంలో పీలేరు , కలకడ, కలికిరి, కేవి.పల్లె మండలాల్లో విభిన్న ప్రతిభావంతులకు వైద్య నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈశిబిరానికి సుమారు వందమంది విభిన్న ప్రతిభావంతులు వైద్య నిర్ధారణ పరీక్షలకు హాజరైయ్యారు. అలాగే వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కార్యక్రమాన్ని కలిగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పీలేరు ఎంఈఓలు లోకేశ్వరరెడ్డి, పద్మావతమ్మ పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలోని 4 మండలాలలోని పాఠశాలలు మరియు భవిత కేంద్రాలలో చదువుకుంటున్న దివ్యాంగ పిల్లలకు కావలసిన వినికిడి యంత్రాలు, ట్రై సైకిల్, సీపీ చైర్స్, రొలేటర్‌లు తదితరాలు పంపిణీ చేయడం కొరకు ఈ ఉపకరణాల నిర్ధారణ పరీక్షల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భవిత కేంద్రాలలో దివ్యాంగ పిల్లలకు అవసరమైన ప్రత్యేక బోధన, ఫిజియోథెరఫీ వారికి ఎస్కార్ట్, ట్రాన్సుపోర్టు బాలికలకు తగు వేతనం, గృహ ఆధారిత అలవెన్సులను, డ్రై రేషన్, రీడర్ అలవెన్సు ఇవ్వడం జరుగుతుందని దీనిని అందరూ ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. జిల్లా సహిత విద్య సమన్వయకర్త జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆత్మస్థైర్యంతో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను అన్ని రకాల అలవెన్సులను పెన్షన్, రిజర్వేషన్ వినియోగించుకుంటూ భవిత కేంద్రాలలో ఇచ్చే సేవలను ఉపయోగించుకుంటూ ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి ప్రత్యేక సమ్మిళిత సహిత ఉపాధ్యాయుల యొక్క సేవలను తీసుకుంటూ చక్కగా అభివద్ధి చెందాలన్నారు. ఈశిబిరంలో విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు 6 నుంచి 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు వందమందికి పైగా హాజరైయ్యారు. వారికి వీల్ ఛైర్స్, సేఫ్ ఛైర్స్, రొలేటర్సు, వినికిడి యంత్రాలు అర్హత కలిగిన వారందరిని కూడా వైద్యులు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం యర్రయ్య, సురేంద్రనాధరెడిడ, ఈఎన్‌టీ నిపుణులు ఈశ్వర సురేంద్ర, డాక్టర్లు సోమశేఖర్‌రెడ్డి, మమతా షహీన్తాజ్, భవిత కేంద్రంలోని సహిత విద్యా ఉపాధ్యాయులునాగేంద్ర, సుబ్రమణ్యం, నేతాజీ, ధనలక్ష్మి, రెడ్డి ప్రసాద్, సీఆర్పీలు మురళీధర్‌రాజు, అశోక్‌లు పాల్గొన్నారు.

### వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన
## ఉత్పత్తులను మాత్రమే రైతులకు విక్రయించాలి

ముద్దనూరు, జూలై 08, ప్రభాతవార్త:



మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సోమవారం నాడు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లతో సమావేశాన్ని నిర్వహించినట్లు క్వాలిటీ కంట్రోల్ ఇన్స్‌పెక్టర్ మరియు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి. వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డీలర్ వ్యవసాయ శాఖ నియమ నిబంధనలను అనుసరించి వ్యాపార లావాదేవీలు కొనసాగించాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి డీలర్ తమ దుకాణాల్లో లైసెన్స్ వివరాలను కనిపించే విధంగా ప్రదర్శించాలని అలాగే స్టాక్ రిజిష్టర్లు సక్రమంగా రాసి పెట్టుకోవాలని ధరల పట్టిక కనిపించే విధంగా రాసి ఉంచాలని, స్టాక్ వివరాలు తెలిపే విధంగా బోర్డు ప్రతిరోజు అప్డేట్ చేసి పెట్టుకోవాలని తెలిపారు. అలాగే అమ్మిన ప్రతి వాటికి ప్రతి రైతుకు నగదు బిల్లు ఇవ్వాలని డీలర్లకు సూచించారు. గొడౌన్లు అనుమతి ఉన్న వాటిలోనే ఉత్పత్తులు నిల్వ చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన బయో ఉత్పత్తులు మాత్రమే రైలుకు విక్రయించాలని అనుమతి లేని వాటిని విక్రయిస్తేకఠిన చర్యలు తీసుకుంటామని తెలపారు. పురుగుమందుల నియంత్రణ చట్టం 1968ప్రకారం అలాగే విత్తన నియంత్రణ చట్టం 1983ప్రకారం మరియు ఎరువుల నియంత్రణ మండలి 1985ప్రకారం మాత్రమే వ్యాపార లావాదేవీలు కొనసాగించాలని డీలర్లకు సూచించారు. ఇనుపుట్ డీటర్లు తమ దుకాణాల పేర్లు చక్కగా కనిపించేలా బోర్డ్సు రాసి ఉంచుకోవాలని తెలిపారు. అలాగే కొనుగోలు చేసిన ప్రతి వాటికి ఇన్వాయిసులు(బిల్స్) అలాగే లాటు నెంబర్లు, బ్యాచ్ నెంబర్లు చక్కగా ఉండేలా సరిచూసుకోవాలని తెలిపారు. కాలము చెల్లిన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులను దుకాణంలో ఉంచరాదని అలాగే రైతులకు విక్రయించరాదని సూచించారు. డీలర్లు షాపు అడ్రస్(చిరునామ) మరియు గోడౌన్ అడ్రస్(చిరునామ) వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన వాటిలోనే వ్యాపార లావాదేవీలు కొనసాగించాలని తెలిపారు. ఎవరైనా లైసెన్స్ అనుమతి లేకుండా వ్యాపారాలు కొనసాగిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ఇన్‌పుట్ డీలర్లు పాల్గొన్నారు.

## శివోహం సేవలు ప్రశంసనీయం

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 08, ప్రభాతవార్త:



శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి సేవలు ప్రశంసనీయమని సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్‌లు తెలిపారు. సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, ట్రస్ట్ చైర్మెన్, శివోహం అన్నప్రసాద సేవాసంఘం ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి 50వ వివాహ మహోత్సవం, 75వ జన్మదినం సంధర్భంగా ఆయన సహకారంతో అన్నప్రసాద సేవ నిర్వహించారు. దాదాపు 800మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ వరుణ్‌కుమార్ మాట్లాడుతూ దాదాపు గత 2సంవత్సరాలుగా శివోహం అన్నప్రసాద సేవాసంఘం వారు అన్నప్రసాద సేవ నిర్వహించడం ప్రశంసనీయం అన్నారు. ప్రతి వారం వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శివోహం అన్నప్రసాద సేవ సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, సభ్యులు ఈ కార్యక్రమం నిర్వహించడం వారి సేవానిరతికి నిదర్శణమన్నారు. వారి సేవలు మరిన్ని రోజుల పాటు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటి సభ్యులు విష్ణు నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు

పీలేరు, జూలై 08 ప్రభాతవార్తః




తెలుగు నేలపై సంక్షేమపునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయిన దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ ఛైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మాజీ సీఎం వైఎస్సార్ బ్రతికి ఉంటే ఏపీ పరిస్థితి మరోలా ఉండేదని అన్నారు. ఆయనను కోల్పోవడం రాష్ట్ర ప్రజలకు తీరనిలోటని చెప్పారు. వైఎస్ జయంతి వేడుక రోజున ఆయన సేవలను స్మరించుకుంటున్నట్లు తెలిపారు. లీడర్ అంటే ఎలా ఉండాలో చూపించిన నాయకులు వైఎస్ అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి గొప్ప పరిపాలన అందించారని ఆయన గుర్తుచేశారు. రాజన్న రైతు జీవనంలో అమరం ప్రజల గుండెల్లో పదిలం. జన హృదయ విజేత సంక్షేమ ప్రధాత అపర భగీరధుడు అని కొనియాడారు. రాష్ట్ర చరిత్రలోనే 108 అంబులెన్సు ప్రవేశపెట్టి రోడ్డు ప్రమాదాల మరణాలను తగ్గించిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. ఆరోగ్యానికి పెద్దపీట వేసి ఎంతోమందికి పున:జన్మ ప్రసాదించిన దేవుడు వైఎస్సార్ అని వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయంబర్సుమెంటు జల యజ్ఞం, మహిళ సంఘాలకు పావలావడ్డీ, ఇలా వైఎస్సార్ పేరు చెబితే ఎన్నో సంక్షేమ పథకాలకు పెద్దపీఠ వేసి 2009లో రెండవసారి సీఎం అయ్యారని కొనియాడారు. ఈకార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షులు నల్లారి శ్రీకర్‌రెడ్డి, పల్లవోలు మాజీ సర్పంచి జనార్ధన్‌రెడ్డి, వేంపల్లె బావాజీ, మద్దిరాళ్ల మల్లికార్జున, కాంతమ్మ, ఖాదర్‌బాషా, విశ్వనాథ్, రఘు, షామీర్, సిద్దు, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత మరుపురాని యువరాజు

రైల్వేకోడూరు,జులై 8,ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మనసున్న మహారాజని రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు అన్నారు.సోమవారం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఆయన పరిపాలన ఒక సువర్ణ యుగమని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఆయన మరణం తర్వాత ఎన్నో రాజకీయ పరిణామాలు మరువ రానివని ఆయనే బ్రతికుంటే ఇటేవంటి రాజకీయాలు జరిగేవి కాదని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి అంటే తెలియనివారు లేరని ప్రతి ఒక్క కుటుంబం ఆయనను నిత్యం స్మరిస్తుందని ఆయన అన్నారు.అనంతరం కోడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పంట్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.స్థానిక తోల్ గెటి వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి జై వైయస్సార్,జై జై వైయస్సార్:ం అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పంజం సుకుమార్ రెడ్డి,రామిరెడ్డి ధ్వజరెడ్డి, కిషోర్ రెడ్డితో పాటు గుత్తి రెడ్డి హరినాద్ రెడ్డిపనూకా మహేశ్వర్ రెడ్డి, కొప్పల శంకరయ్య శెట్టిగుంట షఫీ,అనంతరాజుపేట షఫీ,వాటర్ ప్లాంట్ రాజా,సర్పంచులు ఆనాల చెంగల్ రెడ్డి, దార్ల చంద్రశేఖర్ దొమ్మరాజు, సుబ్రహ్మణ్యరాజు, రిటైర్డ్ డి.ఎస్.పి సుబ్బారావు, మైనార్టీ నాయకులు అన్వర్ భాష ముజీబ్ కోడూరు మస్తాన్ కరిముల్ల, జబ్బిటిసి రత్నమ్మ మారెళ్ల రాజేశ్వరి,అరుణ,లత,ఆర్ వి రమణ,దార్ల రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు,



మైదుకూరు జులై 8, ప్రభాతవార్త :

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు వైయస్సార్సిపి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైసిపి నాయకులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ప్రధాత దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఈరోజు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు ఈరోజు ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి, మూలె భరత్‌రెడ్డి, షరీఫ్, కెసి.లింగన్న, అట్లూరు సుబ్బారెడ్డి, గుడిపాడు బాబురెడ్డి, మహబుబ్ భాషా, మూలే సుధాకర్ రెడ్డి, కిరణ్మయి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తన గెలుపు కోసం తిరుమల పాదయాత్రకు మొక్కుకున అభిమానులకు సంఘీభావం తెలిపిన మంత్రి మండిపల్లి



చిన్నమండెం, జూలై 8, ప్రభాతవార్త :

2024 మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి ఎమ్మెల్యేగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గెలుపొంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టడంతో తిరుమల వెంకటేశ్వరస్వామికి మొక్కుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, మండిపల్లి అభిమానులకు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సంఘీభావం తెలియజేశారు. సోమవారం కొత్తపల్లె గ్రామం శ్రీనివాసపురం నుండి పాదయాత్ర మొదలు పెట్టారు. వారికి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి రాముని గుడిలో కొబ్బరికాయ కొట్టి సంఘీభావం తెలిపారు. పాదయాత్ర పీలేరు బకరాయపేట, తిరుపతి మీదుగా తిరుమలకు చేరుకొని అక్కడ తలనీలాలు సమర్పించి దేవున్ని దర్శించుకోనున్నట్లు కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మొహరం వేడుకలు



చిన్నమండెం, జూలై 8, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో జిల్లాలోనే అత్యంత ఘనంగా హిందూ ముస్లీం సోదరలు కలిసి జరుపుకొనే మొహరం వేడుకలు నెలవంక కనిపించడంతో ఆదివారం రాత్రి నుండి ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా పీర్ల మకాన్ కమిటి పెద్దలు గందపు పీరు పెట్టెలను కిందకి దించి చదివింపులు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ తొమ్మిదిరోజులు అంగరంగ వైభవంగా జరిగే పీర్ల పండుగ వేడుకలు సోమవారం నుండి ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం పెట్టెలను మంగళ వాయిద్యాలతో ఊరేగింపు చేసి తిరిగి మకాన్‌లో ఉంచారు. మూడవ రోజు గందప పీరును ప్రతిష్టిస్తారు. అప్పటి నుండి రోజుకోక కార్యక్రమంలో అత్యంత ఘనంగా జరుగుతుంది. గంధపు పీరు బాసికం, గంధపు పీరు మెరువనికి జిల్లా వాసులే కాక పక్క రాష్ట్రాల నుండి కూడా ముస్లీం సోదరులు వేలాదిగా తరలి వస్తారు. తొమ్మిదిరోజుల పాటు మండల కేంద్రంలో మొహరం వేడకల సందడి నెలకొననుంది.

## ఘనంగా వెలుగుస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

మదనపల్లె, జులై 8 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అ మ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాల 27వ వార్షికోత్సవ వేడు కలు వెలుగు సెక్రటరీ ఉద యమోహన్‌రెడ్డి ఆధ్వర్యం లో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా స్వర్గీయ పద్మజ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం సెక్రటరీఎమాట్లాడుతూ 1997లో పద్మజ ఆశయాల మేరకు స్వర్గీయ టిఎన్. రఘు నాథ్‌రెడ్డి చేతుల మీదుగా వెలుగు సంస్థ 15మంది దివ్యాంగులతో బెంగుళూరు రోడ్డు నం దు ప్రారంభించడం జరిగిందన్నారు. నేడు అమ్మచెరువుమిట్ట నందు 145మంది దివ్యాం గులు, మూగ బదిరులు, వృద్దులకు సేవలు అందిస్తొందని గుర్తు చేశారు. 27ఏళ్ళు పూర్తి చేసుకొన్న సందర్భంగా యాజమాన్యం, సిబ్బంది ఘనంగా వేడుకలు జరిపారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆర్యవైశ్య రాష్ట్ర సెక్రటరీ నాగరాజు కుమారులు వెంకట కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఎన్.రఘునాథ్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.





రిపోర్టర్స్ కావలెను

తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

| అన్నమయ్య జిల్లా | కడప జిల్లా |
| --- | --- |
| రాయచోటి కలెక్టరేట్, రాయచోటి అర్బన్, రాయచోటి క్రైం, గుర్రంకొండ, కలకడ, పెద్దమండెం, సుండుపల్లె, మంగంపేట, వాయల్పాడు, పెద్దతిప్పసముద్రం | కడప కలెక్టరేట్, కడప అర్బన్, వల్లూరు, చెన్నూరు, కాశినాయన, జమ్మలమడుగు అర్బన్, మైలవరం, యర్రగుంట్ల |

మీ పూర్తి బయోడేటాతో 12వ తేది శుక్రవారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086